
విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
23-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 143

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




మేడారం గిరిజన జాతరకు

## భారీగా ఏర్పాట్లు

జాతరకు ముందే తరలివస్తున్న భక్తులు

బెల్లం కొరుగోళ్లకు విపరీతమైన గిరాకీ

**ములుగు,(ప్రభాత సూర్య):** మేడారంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి జనవరి 31 వరకు జరగనుంది. కోట్లాది మంది భక్తులు వనదేవతలను



గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల

## దుమారం

అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం

ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినేత కౌంటర్



2లో

తిరువనంతపురం-చర్లపల్లి మధ్య

## అమృతభారత్

నేడు కేరళలో జెండా ఊపనున్న ప్రధాని మోదీ

2లో



## ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

నాలుగు రోజుల పాటు బిజీగా కార్యక్రమాలు

దిగ్గజ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు

నేటి ఉదయం హైదరాబాద్‌కు చేరిక






# నైనీ బ్లాక్‌లో పార్టీల గుట్టు

బంగారు బాతుగా మారిన బొగ్గు గని

- ఏకంగా 25 ఏళ్ల లీజుకు అవకాశం
- కాంట్రాక్టర్ కు రూ.వేల కోట్ల ఆదాయం
- భారీ కమీషన్ పై కన్నేసిన పార్టీలు
- మీడియా అధిపతి పోటీకి దిగడంతో రచ్చ

తెలంగాణలో కొద్దిరోజులుగా నైనీ బ్లాక్ బొగ్గు గని టెండర్ల వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా తెలంగాణ బయట ఒక బొగ్గు గనిని దక్కించుకొని బొగ్గును వెలికితీసేందుకు సిద్ధం కాగా.. ప్రభుత్వంలోని కొందరు పెద్దలు దీని కాంట్రాక్టు దక్కించుకునేందు, ఇందులో కమీషన్లు పొందేందుకు చేసిన ప్రయత్నాలు ఈ అంశాన్ని బజారున పడేశాయి. ఓ మీడియా సంస్థ అధిపతి కూడా కాంట్రాక్టు కోసం ప్రయత్నించడం, అది దక్కదని తెలిసేటప్పటికి ప్రభుత్వంలోని ఓ ముఖ్యుడిపై అనుచిత కథనం ప్రసారం చేయడంతో.. చివరికి టెండర్లనే రద్దు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ అంశంపై ప్రధాన ప్రతిపక్షం తమ బాధ్యతగా మరిన్ని వివరాలు వెల్లడించడంతో.. నైనీ బ్లాక్ అన్నది రాజకీయ పార్టీలన్నింటికీ బంగారుబాతుగా మారిందన్న విషయం ప్రజలకు అర్థమయింది.

ఒడిశాలోని అంగూల్ జిల్లాలో ఉన్న నైనీ కోల్‌బ్లాక్‌ను 2015లో సింగరేణి సంస్థ దక్కించుకుంది. ఈ బ్లాక్ 2200 ఎకరాల్లో విస్తరించి ఉంది. 200 ఎకరాల్లో ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపు టెండర్లను ఏపీకి చెందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన కంపెనీ గతంలో సొంతం చేసుకుంది. సింగరేణి సంస్థ బొగ్గును ఉత్పత్తి చేస్తోంది. మిగతా 2 వేల ఎకరాల్లో బొగ్గు వెలికితీతకు గతంలోనే టెండర్లు జారీ అయ్యాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత టెండర్లను రద్దుచేసి, కొత్తగా టెండర్లు పిలిచింది. ఈ నెల 29 వరకు దాఖలుకు అవకాశం కల్పించింది.

ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో:



ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో

# సిఎం రేవంత్ భేటీ

తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వివరించిన సిఎం

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌పై వివరణ

హైదరాబాద్‌లో ఫ్లాలో అప్ సదస్సు నిర్వహణకు విజ్ఞప్తి

**హైదరాబాద్, (ప్రభాత సూర్య):** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంఎండీ జెరెమి జిగ్నస్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు.

2లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో

## కీలక పరిణామం

బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు సిట్ నోటీసులు

నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం



- నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ
- ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం



## ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

- 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్
- తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం
- ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ధి
- బోనస్ తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు
- వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజామాబాద్,నల్లగొండ జిల్లాలు

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హామీ

# నైనీ బ్లాక్‌లో పార్టీల గుట్టు



(మొదటి పేజీ తరువాయి)

ఒడిశా రాష్ట్రంలోని ఈ బొగ్గును తెలంగాణలోని మంచిర్యాల జిల్లా జైపూర్‌లో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న థర్మల్ పవర్‌ప్లాంట్(ఎస్టీపీపీ)కు తరలించాల్సి ఉంటుంది. కాగా, ఓబీ వర్క్ (మట్టి ఎత్తిపోసే పనుల)తోపాటు బొగ్గు తోడే పనులకు (ఎక్స్‌కవేషన్) సంబంధించిన టెండర్లను తమవారికి ఇప్పించుకునేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేసినట్టు ఆరోపణలున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న నాయకుడు తన సన్నిహితుడి కంపెనీకి నైనీ గని టెండర్ ఇప్పించేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్లు ప్రచారం జరిగింది. మరోవైపు ప్రభుత్వంలోని మరో కీలక నేతకు సింగరేణికి గతంలో పనిచేసిన ఉన్నతాధికారితో సన్నిహిత సంబంధాలు ఉన్నట్టు, ఆయన సూచన మేరకు ఈ నేత తన బినామీల పేరుతో సింగరేణిలో పెట్టుబడులు పెడుతున్నట్టు ఎప్పటినుంచో రాజకీయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. దీనికితోడు ఓ మీడియా చానల్ అధిపతితో ఆయన వ్యాపార సంబంధాలు పెంచుకున్నారని చెప్పుకుంటున్నారు. ఆ మీడియా చానల్ అధిపతి తన అల్లుడికి చెందిన మైనింగ్ కంపెనీకి టెండర్లు దక్కేలా చక్రం తిప్పినట్టు, అల్లుడి కంపెనీతో కలిపి కన్సార్షియం ఏర్పాటు చేయించినట్టు ఆరోపణలున్నాయి. అంతేకాకుండా.. సదరు మీడియా అధిపతి రాష్ట్రంలోని బీజేపీ కీలక నేత ద్వారా కేంద్ర పెద్దలను ప్రసన్నం చేసుకున్నట్టు ప్రచారం జరిగింది. ఈ మేరకు ఎవరికి వారు వాటాలు నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆ కంపెనీకి అనుకూలంగా నిబంధనలు రూపొందించారనే ప్రచారం ఉంది. దీంతో తన అల్లుడి కంపెనీకి టెండర్లు దక్కడం ఖాయమని మీడియా అధిపతి గట్టిగా నమ్మినట్టు తెలిసింది.

**పెద్ద నేత రంగంలోకి దిగడంతో..**

అయితే ఊహించని విధంగా నైనీ బ్లాక్ టెండర్ల కోసం పోటీ పెరిగింది. ఒకేసారి 25 ఏళ్ల లీజుకు సంబంధించి పనులు దక్కుతుండడం, ఏటా వందల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉండడంతో దీనిపై అందరూ కన్నేశారు. ఎవరికి వారు తమవారికే టెండరు దక్కాలని ప్రయత్నించారు. మరో ముఖ్యనేత తన సోదరుడి కంపెనీకి దీనిని ఇప్పించాలని చూశారు. కానీ, అది దక్కే అవకాశం లేకపోవడంతో నిబంధనల్లోని తప్పిదాలను ఎత్తి చూపుతూ కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయటానికి సిద్ధమయ్యారు. గతంలో నేరుగా ప్రధాని మోదీకి ఫిర్యాదు చేసిన అనుభవం ఆయనకు ఉంది. దీంతో ఆయనను నైతికంగా దెబ్బతీసి.. వెనకడుగు వేసేలా చేసేందుకు టీవీ చానల్ లో నిరాధారమైన కథనాన్ని ప్రసారం చేశారు. అయితే ఇందులో మహిళా ఐఏఎస్‌లకు అనైతికత అంటగట్టడంతో అది తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇదే అదనుగా మరో మీడియా సంస్థ అధిపతి రంగంలోకి దిగి.. కథనాలు వడ్డించడంతో వివాదం మరింత ముదిరింది. చివరికి సంబంధిత శాఖ మంత్రి కల్పించుకొని మొత్తం టెండర్లనే రద్దు చేయాల్సివచ్చింది.

**కమీషన్ల బాగోతం వెలుగులోకి..**

నైనీ బ్లాక్ టెండర్ల వ్యవహారంలో ప్రభుత్వంలోని పెద్దల మధ్య నెలకొన్న పోటీ.. ప్రజలకు మాత్రం చాలా విషయాలనే చెప్పింది. ప్రజల బాగోగులు చూడాల్సిన వారు.. కాంట్రాక్టుల కోసం అర్రులు చాస్తూ తమ జేబులు నింపుకొనేందుకు ప్రాధాన్యమిస్తారని తేలిపోయింది. ఈ అంశంపై ఆరోపణల రూపంలోనైనా ప్రధాన ప్రతిపక్షం వెల్లడించిన కొన్ని అంశాలు.. నైనీ బ్లాక్ ద్వారా రాజకీయ పార్టీలకు ఏ స్థాయిలో కమీషన్లు ముడుతున్నాయన్న దానిని బయట పెట్టాయి. తమ హయాంలో గతంలో మైనస్ 7 శాతానికి టెండర్లు వేసేవారని, ఇప్పుడు ప్లస్ 7 నుంచి ప్లస్ 10 శాతం దాకా వేస్తున్నారని, అలా వేసిన కంపెనీకి పనులు అప్పగించడం ద్వారా ప్రభుత్వంలోని పెద్దలు భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ప్రతిపక్షం ఆరోపించింది. ఇదంతా గమనించిన ప్రజలు మాత్రం గతంలో ఒక్క కుటుంబం కోసమే కాబట్టి తక్కువ కమీషన్ సరిపోయిందని, ఇప్పుడు పది మంది కుటుంబాలు కావడంతో తలా కొంత పంచుకునేందుకు ఎక్కువ కమీషన్ వచ్చేందుకు వీలుగా టెండరును నిర్ణయిస్తున్నారని అంటున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు.

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ధిదారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంధ్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం..

## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృతభారత్

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, సూర్యా ప్రతినిధి:** తెలుగు రాష్ట్ర రైల్వే ప్రయాణికులకు శుభవార్త. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు నడవబోతోంది. 23న శుక్రవారం కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. తిరువనంతపురం- చర్లపల్లి మధ్య ఈ అమృత భారత్ రైలు నడవనుంది. అప్పటికే చర్లపల్లి-ముజఫర్ పూర్ (బీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనంతపురం- చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రైలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి.. మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి, తర్వాతి రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది.

## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమీతో సిఎం రేవంత్ భేటీ

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీజ్జంన్స్, అ4ఎఖ్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు. ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో-అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,సూర్యా ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు.

## మేడారం గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

దర్శించుకునేందుకు వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 4వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కులమతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తూ.. సమ్మక్క-సారక్కల త్యాగాలను, గిరిజన సంస్కృతిని సజీవంగా నిలబెడుతోంది. కాకతీయుల కాలం నుంచి ఇప్పటి వరకు మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది.

## ధాన్యం దిగుబడితో పాటు..కొనుగోలులోనూ రికార్డు

**హైదరాబాద్,సూర్యా ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు పక్రియ ముగిసిందని ఆయన వివరించారు.

## ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

**అమరావతి,సూర్యా ప్రతినిధి:** దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిమిషాలకు హైదరాబాద్ కు చేరుకోనున్నారు. మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36కు పైగా కార్యక్రమాలకు సీఎం హాజరయ్యారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో 3 సమావేశాల్లో పాల్గొన్న చంద్రబాబు.. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్వింద్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో నిర్వహించిన 9కి పైగా సెషన్స్, సమావేశాల్లో పాల్గొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక నుంచి ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు ఉపకరించాయని సీఎం చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ను మరింత విస్తరించేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా సదస్సు దోహదం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2025 దావోస్ పర్యటన ద్వారా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారం అయ్యాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు జరిగిన సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, టూరిజం లాంటి రంగాల్లో ఏపీ సాధిస్తున్న విజయాలను వనరుల్ని సమర్ధంగా వివరించామని పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రపంచ దిగ్గజ సంస్థలు భారత్ వైపు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. యువ శక్తి, సమర్ధ నాయకత్వం, పాలసీల కారణంగా ప్రస్తుతం ప్రతీ రంగంలో భారత్ లో కంపెనీలకు అవకాశాలు పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక, యూరప్ లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని వారిలో చంద్రబాబు ఆత్మవిశ్వాసం నింపారు.

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

**మాస్కో, సూర్యా ప్రతినిధి:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్.. వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయించింది. 1867లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2 మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుందన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**జనవరి 25 వరకు దరఖాస్తుకు గడువు ● ఫిబ్రవరి 22న ప్రవేశపరీక్ష**

**తూప్రాన్ పేట ఎంజేపీటీ బాలుర పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ బి.శిరీష**





**చౌటుప్పల్.జనవరి 22. ప్రభాత సూర్య :** గురుకుల పాఠశాలల్లో ఐదు నుండి తొమ్మిది తరగతిలలో ప్రవేశాలకు అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ బి.శిరీష పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం 2026 -27 విద్య సంవత్సరానికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ,బీసీ గురుకులాల్లో ఐదవ తరగతితో పాటు ఆరు నుంచి తొమ్మిదో తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ గురువారం ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహనను కల్పించారు.ఈనెల 25 లోగా సంబంధిత ఆన్లైన్, లేదా మీసేవ కేంద్రాలలో హెచ్ టిటిపిఎస్://టీజీసి ఈటి.సిజిజి/జివొవి.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వచ్చేనెల ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు అప్లై చేసుకొనుటకు విద్యార్థి ఫోటోతో పాటు కుల, ఆదాయ,ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్,స్టడీ కండక్ట్ సర్టిఫికెట్లు కావాల్సి ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ గురుకులల్లో విద్యార్థులను చదివించి వారిని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో తోడ్పాటు అందించాలని తల్లిదండ్రులను కోరారు.

# పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**



**భూదాన్ పోచంపల్లి, జనవరి 22(ప్రభాత సూర్య):** పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం పార్టీ అభ్యర్థులు ఉంటున్నాని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులనే గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం పోచంపల్లి సిపిఎం కార్యాలయంలో సిపిఎం మున్సిపల్ పట్టణ జనరల్ బాడీ సమావేశం పట్టణ కమిటీ సభ్యులు వద్దేపల్లి యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్ పట్టణంలో బలంగా ఉన్న నాలుగు స్థానాలలో కౌన్సిలర్ గా సిపిఎం పార్టీ తరఫున పోటీ చేయనున్నట్లు వారు తెలిపారు. మున్సిపల్ పట్టణం ఏర్పడిన నాటినుండి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం కోసం ప్రజల సమస్యల మీద ఎలాంటి అవగాహన లేనివారు డబ్బు దస్కంతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్న వారికి తగిన గుణపాఠము చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ పట్టణంలో నిషేధిత జాబిత (పిఓబి) ద్వారా తొలగించిన ఇండ్లను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేసినారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికే నిదర్శనమని గత 40నుండి 50 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇండ్లను ఈ జాబితాలో చేర్చడం ఏమిటని ఇది పాలకుల అవివేక మని అన్నారు. ఇప్పటికైనా తొలగించిన ఇండ్లను క్రమబద్ధీకరించాలని కోరారు. పోచంపల్లి మున్సిపల్ పట్టణంగా ఏర్పడ్డ తర్వాత గత పాలకులు పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధం వంటి ప్రాథమిక సమస్యలను కూడా సరిగా పరిష్కారం చేయలేకపోయారని విమర్శించారు. పట్టణంలో నివసిస్తున్న అనేకమంది పేదలకు నేటికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానంగా పట్టణంలో ఉన్న చేనేత కార్మికులు, వివిధ సంఘటిత, అసంఘటిత కార్మికులు కూడా తమ నివాస ప్రాంతాల్లో ఉన్న మౌలిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే ముందుండి పోరాడి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, భేతి కమలమ్మ, పొన్నమోని కృష్ణ, సభ్యులు వెంకటరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాలు పాటించాలని మద్యం షాపులు బంద్ చేపిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మద్యం దుకాణాలు తెరచి ఉండడంతో ఆగ్రహించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం నియంత్రణపై మద్యం షాపుల సమయపాలన పై వెనక్కి తగ్గేదే లేదని తమ వద్దకు వచ్చిన మద్యం వ్యాపారులకు తేల్చి చెప్పిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సూచనల ప్రకారం మధ్యాహ్నం 1గంటల నుండి మాత్రమే వైన్ షాపులు తెరవాలని, సాయంత్రం 6 గంటల తరవాతే పర్మిట్ రూములను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కొండ్రెడ్డి నరసింహ, చిలువేరు శంకర్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, చిలుకూరి శీను, గునిగంటి రాజు గౌడ్, కొండ నవీన్ గౌడ్, ఈసం శివకుమార్, సాదిక్ కురేషి, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వెల్మకన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం



**గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి22:** గట్టుప్పల్.మండలం,వెల్మకన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల వలె మరియు అధికారులుగా చాలా చక్కగా హుందాగా తయారై వారికి ఇచ్చిన విధులను అర్థం చేసుకుని ఈ ఒక్క రోజు వారి యొక్క కర్తవ్యాన్ని సంతోషంగా నిర్వహించారు. దీనివలన విద్యార్థులందరికీ ఉపాధ్యాయుల యొక్క విధి నిర్వహణలో ఎదురయ్యే కష్టసుఖాలను తెలుసుకొని ఉపాధ్యాయ వృత్తిలోని గొప్పదనాన్ని గౌరవాన్ని మాధుర్యాన్ని ఆస్వాదించారు. అధికారులుగా బాధ్యత వహించిన విద్యార్థులకు దానిలోని హుందాతనాన్ని, విధుల పట్ల బాధ్యతలను మరియు సమస్యలను పరిష్కరించడంలో ఎదురయ్యే సవాళ్లను వాటిని పరిష్కరించడం వలన ప్రజలకు కలిగే సౌకర్యాల గురించి అర్థం చేసుకున్నారు. స్వపరిపాలన దినోత్సవం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా T. స్ఫూర్తి, ముఖ్యమంత్రిగా వరుకుప్పల.దినేష్, ఉపముఖ్యమంత్రిగా S. గౌతమ్, విద్యాశాఖ మంత్రిగా D. నవ్య,MLA గా D. రాజేష్, సర్పంచ్ గా ఖ. కాలేశ్వర్ రాజ్,AAPC చైర్మన్ గా దీ. సిద్ధార్థ, కలెక్టర్ గా K. నిఖిల, జాయింట్ కలెక్టర్ గా V. దీపిక,ఐజూా గా D . సాయిశ్రీ ,వీజూా గా ఐ.కావ్య,వీPDO గా D. వసికర్ వ్యవహరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. బుగ్గ రాములు గారు ప్రసంగిస్తూ ఒక్కరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా అధికారులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందిస్తూ వారి యొక్క జీవితంలో ఇలాగే అధికారులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా మంచి మంచి పదవులు పొందాలని నేటి బాలలే రేపటి పౌరులుగా అధికారులుగా ఎదిగి తద్వారా సమాజంలోని ఆటంకాలని అసాంఘిక శక్తులను ఎదిరించి సమాజాన్ని మంచి మార్గంలో నడిపిస్తూ సమాజ శ్రేయస్సుకి దేశానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు N. లింగయ్య,A. దేవదాస్ ఐ. వాచస్పతి చారి బి. మల్లయ్య జబున్నీసా బేగం , B. మల్లేష్, U. సుమ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేషం.పాల్గొన్నారు.

# సేవాభావమే ఆయుధంగా.. గెలుపే లక్ష్యంగా 19వ డివిజన్ రేసులో వేన్నం రజితా రెడ్డి

**కాంగ్రెస్ టికెట్ కోసం పోటీలోకి దిగిన నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు**



**కరీంనగర్, జనవరి 22(ప్రభాత సూర్య):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ (రేకుర్తి) కార్పొరేటర్ స్థానం జనరల్ మహిళా కేటగిరీగా ఖరారవడంతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ రేసు ఆసక్తికరంగా మారింది. ఈ స్థానానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేన్నం రజితా రెడ్డి బరిలో నిలవడంతో రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన అనతి కాలంలోనే జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించిన వేన్నం రజితా రెడ్డి, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ జిల్లా స్థాయి నాయకుల ప్రశంసలు అందుకున్నారు. ఆమె సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించింది.

**మహిళా కాంగ్రెస్‌కు పటిష్ఠ బలం**

సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొనసాగుతూ అనేక మంది మహిళా కార్యకర్తలను తీర్చిదిద్దిన రజితా రెడ్డి, పట్టణం నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. మహిళల హక్కులు, సంక్షేమ అంశాలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించారు.

**రేకుర్తిలో పెరుగుతున్న మద్దతు**

రేకుర్తి డివిజన్‌లో ప్రజల సమస్యలపై స్పందిస్తూ ముందుండే నాయకురాలిగా రజితా రెడ్డికి మంచి పేరు వచ్చింది. ముఖ్యంగా మహిళలు, యువత నుంచి ఆమెకు బలమైన మద్దతు లభిస్తోంది. డివిజన్ అభివృద్ధికి ఆమెలాంటి నాయకత్వం అవసరమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్ టికెట్ వేన్నం రజితా రెడ్డికే కేటాయిస్తే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రాంత ప్రజలు కూడా రజితా రెడ్డి గెలుపు ఖాయమని స్పష్టంగా చెబుతున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్**




**సంస్థాన్ నారాయణపురం, జనవరి 22(ప్రభాత సూర్య):** క్రీడలతో యువకులలో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సంస్థాన్ నారాయణపురం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ రవీణ, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... 50 సంవత్సరాలుగా ఒక యువజన సంఘాన్ని స్థాపించి గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం నేటి యువతకు ఆదర్శనియమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేయడంలో నీటి యువత ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,రుద్ర రాములు,పబ్బు మాదవులు,వీరమళ్ళ బాలరాజు,వీరమళ్ళ గోపాల్ బచ్చనగోని గాలయ్య,ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి,దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ,చిలివేరు సంజీవ,పందుల యాదగిరి,సింగపంగ రమేష్,పందుల వెంకటేష్,గడ్డం యాదగిరి, నోముల యాదయ్య, వలిగొండ మాదవ్, తదితరులు పాల్గొన్నారు.


# దాతృత్వం చాటుకున్న సిలువేరు మంగయ్య

**తన డ్రైవర్ కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

**చౌటుప్పల్.జనవరి 22. ప్రభాత సూర్య:** యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మణికంఠ మిల్క్ సెంటర్ యజమాని సిలువేరు మంగయ్య తన వద్ద పని చేసిన డ్రైవర్ కొరిమి సురేష్ ఈనెల 14న అకాలమరణం చెందాడు. డ్రైవర్ కొరిమి సురేష్ దశదినకర్మలకు మానవత దృక్పథంతో స్పందించి సిలివేరు మంగయ్య తన వంతుగా సాయంగా 50వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేసి తన దాతృత్వాన్ని చాటుతున్నారు.



# పటాన్చెరు డివిజన్ నుండి జీ. ఎచ్. ఎమ్. సీ. సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్ కార్యాలయనికి మార్చినందువల్ల నిరసనగా ఒకరోజు నిరవధిక నిరాహార దీక్ష





**పటాన్చెరు జనవరి 22 ప్రభాత సూర్య:** మండలం లోని జీ. ఎచ్. ఎమ్. సీ. సర్కిల్ కార్యాలయాన్ని వీడి తెల్లాపూర్ కార్యాలయం నుండి విధులు నిర్వహిస్తున్నం దుకు నిరసనగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరవధిక నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అత్యధిక పేదలు నివసించే పటాన్చెరులో వారికి సత్వర సేవలు,సమస్యల పరిష్కారానికి ఖచ్చితంగా. జీ. ఎచ్. ఎమ్. సీ. పటాన్చెరు సర్కిల్ కార్యాలయం నుంచే జీ. ఎచ్. ఎమ్. సీ. అధికారులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్. పటాన్చెరు జి.హెచ్.ఎం.సి సర్కిల్ కార్యాలయాన్ని పటాన్చెరు నుండి తెల్లాపూర్?కు తరలించినందుకు నిరసనగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు గురువారం నాడు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పటాన్చెరులోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల ఫ్రీడమ్ పార్క్ వద్ద,నిర్వహించిన ఒకరోజు నిరవధిక నిరాహార దీక్ష ధర్నా కార్యక్రమం స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో శాంతియుతంగా మరియు విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పటాన్చెరు ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో ఇక్కడ ఉంటున్న జనాభాతో పాటు దేశ నలుమూలల నుండి బతుకుదెరువు కోసం వచ్చిన పేద ప్రజలు ఇక్కడ అధిక సంఖ్యలో జీవిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిన డి లిమిటేషన్ వల్ల అదనంగా ముత్తంగి ప్రాంతం కూడా పటాన్చెరు డివిజన్ లో కలిసి నూతన కాలనీలు,వెంచర్లతో అత్యధిక జనాభా కలిగిన డివిజన్ గా మారింది. ఇటువంటి సమయంలో పటాన్చెరు లో అద్భుతంగా నిర్మించిన జి.హెచ్.ఎం.సి కార్యాలయం ఉండడం వల్ల అధికారులు, మరియు. జీ. ఎచ్. ఎమ్. సీ. సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండదని అన్నారు. అయితే ఇటీవల తెల్లాపూర్ లో సర్కిల్ కార్యాలయాన్ని నిర్మించడంతో జి. ఎచ్. ఎమ్.సీ. అధికారులు పటాన్చెరు డివిజన్ లో ఉన్న. జి. ఎచ్. ఎమ్. సీ. కార్యాలయం పూర్తిగా వీడి తెల్లాపూర్ కార్యాలయం నుండి నిధులు నిర్వహిస్తున్నారు. దీని వల పటాన్చెరు, జెపి కాలనీ, ముత్తంగి వార్డుల ప్రజలు ప్రతి చిన్న సమస్య పరిష్కారం కోసం తెల్లాపూర్ వరకు ప్రయాణం చేయలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయమై జి. ఎచ్. ఎమ్. సీ. కమిషనర్ శ్రీ =ఎ కర్ణన్ ని కలిసి పటాన్చెరు సర్కిల్ కార్యాలయం నుండే అధికారులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా పై అధికారుకు స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వం కూడా పేద ప్రజలకు మేలు జరిగేందుకు ఈ విషయము చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు పటాన్చేరు ప్రజలతో కలిసి పోరాడతానని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ సర్పంచ్ విటల్ రెడ్డి , పృథ్వీ రాజ్ , పటాన్చెరు డివిజన్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, బండ్లగూడ అధ్యక్షులు భరత్ కుమార్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, ప్రవేట్ పాఠశాల యొక్క యాజమాన్యం, నాయకులు, పెద్దలు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలుపుతూ ఖచ్చితంగా పటాన్చెరు. జి. ఎచ్. ఎమ్. సీ. కార్యాలయం నుండే అధికారులు సేవలు అందించాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈ నిరసనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, అలాగే శాంతియుతంగా కార్యక్రమం నిర్వహించేందుకు తోడ్పడిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎగిరిన డ్రోన్, పెరిగిన ఆత్మవిశ్వాసం





**పటాన్చెరు జనవరి 22 ప్రభాత సూర్య:** మండలం లోని డ్రోన్ బూట్ క్యాంపు నాలుగో రోజు, గీతం విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీపై స్వీయ అవగాహనను ఏర్పరచుకోవడంతో పాటు, వాటిని ఎగరవేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిపుణుల మార్గదర్శనంలో, ఏడు క్వాడ్ ఎక్స్ కాప్టర్లను విజయవంతంగా పరీక్షించారు. డ్రోన్ నిర్మాణం, పనితీరు పరీక్షలో విలువైన ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. జీపీఎస్ ఆధారిత హెక్సాకాప్టర్ ను ఎగరవేయడానికి విద్యార్థులకు అవకాశం ఇచ్చారు. ఇది పరిశ్రమ స్థాయి డ్రోన్లలో ఉపయోగించే అధునాతన నావివేషన్, విమాన స్థిరీకరణ, నియంత్రణ వ్యవస్థలను తెలుసుకునే వీలు కల్పించింది. దీనికి అదనంగా, ప్రాథమిక విమాన నియంత్రణలు, యుక్తి పద్ధతులను అర్థం చేసుకుంటూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా బుల్లి (నానో) డ్రోన్ ఫ్లయింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. రోజంతా, విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీ, క్రమాంకనం, విమాన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. అభివృద్ధి చెందుతున్న వైమానిక సాంకేతికతల పట్ల ఆసక్తి, సాంకేతిక ఉత్సుకత, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. మొత్తంమీద, డ్రోన్ బూట్ క్యాంపు పరిశ్రమ ఆధారిత శిక్షణను అందించడమే గాక, డ్రోన్ సాంకేతికతలో సైద్ధాంతిక జ్ఞానాన్ని, వాస్తవ-ప్రపంచ వినియోగం మధ్య ఉన్న అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించింది.






# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి.:జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 22:** గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.గురువారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశముఖి మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల మొదటి బ్యాచ్ ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలకు మంచి జరగాలంటే సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టం--2018పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆరు బ్యాచులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి పి ఓ జానకి రెడ్డి , డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పటాన్చెరు బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు మాద్రి పృథ్వీరాజ్

**పటాన్చెరు జనవరి 22ప్రభాత సూర్య:** మండలంలోని ఇస్నాపూర్, గుమ్మడిదల మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో తన్నీరు హరీష్ రావు సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎర్రోల శ్రీనివాస్, ఆదర్శ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , గడీల శ్రీకాంత్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సోమి రెడ్డి, మాద్రి పృథ్వీరాజ్, శ్రీధర్ చారి, మెరాజ్ ఖాన్, చిన్న తదితరులతో పాటు బీఆర?స్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి శుభాకాంక్షలు తెలిపిన మండల వైద్యాధికారి డాక్టర్ రవీనా మేడం



**సంస్థాన్ నారాయణపురం,జనవరి 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామికి మండల వైద్యాధికారి డాక్టర్ రవీనా మేడం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సూరపెల్లి వెంకటేష్, బల్గూరి శివ, చిలువేరు రమాదేవి శంకర్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జనగాం అంజయ్య – లక్ష్మమ్మ దంపతుల కుమారుడు జనగాం సతీష్ స్వామి– మహేశ్వరి దంపతులు వారి నివాసంలో జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, మారగొని శంకర్ గౌడ్, సాదక్ ఖురేసి శివ స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి






## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**యాదాద్రి భువనగిరి, జనవరి 22(ప్రభాత సూర్య):** గురువారం హైదరాబాద్ నుండి నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ఎన్నికల అధికారులు/కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీ పరిధిలో 104 వార్డు లకు గాను మొత్తం 212 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల విషయమై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా నిఘాను ఉంచేందుకు వీలుగా ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ టీంలను నియమిస్తున్నామని అన్నారు. బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో తగిన సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులను నియమించేలా ఇప్పటికే సిబ్బందిని గుర్తించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు,కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం

### ఘనంగా బొల్లేపల్లి సీతారామరాజు 50 వ జన్మదిన వేడుకలు..

### జన్మదిన పురస్కరించుకొని హెల్మెట్లు పంపిణీ చేసిన సీతారామరాజు..





**కూకట్ పల్లి, జనవరి 22 (ప్రభాత సూర్య):** ప్రజాసేవకే నా జీవితం అంకితమని బిజెపి మేడ్చల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి, కంటెస్టెడ్ కార్పొరేటర్, తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి, సంఘ సేవకులు బొల్లెపల్లి సీతారామరాజు అన్నారు. గురువారం ఆయన 50 జన్మదిన వేడుకలు హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ చౌరస్తా (ముత్యాలమ్మ గుడి ఆవరణలో) బిజెపి శ్రేణులు, బట్రాజు బంధువుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు,శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మారబోయిన రవికుమార్ యాదవ్ తోపాటు, కుల బంధువులు, బిజెపి శ్రేణులు శాలువా సత్కరించి, కేక్ కట్ చేయించి అయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జన్మ దిన సందర్భంగా సుమారు 150 మంది కి పైగా శిరస్త్రాణాలు (హెల్మెట్) రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి గొప్ప సేవా కార్యక్రమం చేపట్టిన సీతారామరాజు సేవలను ఆయన కొనియాడారు. ఆయురారోగ్యాలతో పేదలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. బొల్లేపల్లి సీతారామరాజు మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి. విలువైన ప్రాణాలను కాపాడుకోండి. అనే ఒక ప్రయత్నంతో ముందడుగు వేశానన్నారు. ఇంతటి పండుగ వాతావరణం లో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో సామాజికంగా, రాజకీయంగా సేవలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్రాజు సంఘం రాష్ట్ర నాయకులు వెంకటరమణ రాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, ప్రచార కార్యదర్శులు సరస్వతి నరేందర్ రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి కూరపాటి శ్రీ రామ రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల రాధాకృష్ణ భట్, డివిజన్ అధ్యక్షులు అరుణ్, నాయకులు కృష్ణంరాజు, వేణు యాదవ్, ఏ.గోపాల్ రావు, శ్రీను, నాగరాజు, లక్ష్మీనారాయణ, వీరు యాదవ్, సైదమ్మ,దుర్గా, రాజేశ్వరి, సుధాకర్ రెడ్డి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లిలో పర్యటించిన రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**గండిపేట్, : సూర్యా ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడినా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం డివిజన్‌లోని మెహిఫిల్ వెనుక ప్రాంతంలోని మైలార్ దేవ్ పల్లి ప్రధాన గ్రామం,పరిసర ప్రాంతాల్లో దాదాపు అన్ని ప్రాంతాల్లో జాయింట్ కలెక్షన్ పనులు పూర్తి అయ్యే విధంగా అభివృద్ధి పనులలో భాగంగా దాదాపు రూ.20 లక్షల రూపాయల విలువగల నూతన భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ,పైప్ లైన్ పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జలమండలి అదికారులు,పార్టీ నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం ఖదీర్, లోక్నాథ, స్థానిక బస్తీ నాయకులు పిల్లి శేఖర్ యాదవ్, కుంబ యాదయ్య, జగన్ యాదవ్, అయిటి పాముల మల్లీఖార్జున్, అయిటి పాముల దయానంద్, రామిడి మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, గుమ్మడి రవీందర్ రెడ్డి, కే.ఎన్.ఉమామహేశ్వర్ జీ, కే.ఎన్.దయానంద్ జీ, మజర్, జీహెచ్ఎంసీ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.




# పదవ తరగతి విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ స్టడీ మెటీరియల్ పంపిణీ




**చండూర్ ప్రభాతసూర్య జనవరి 22:** చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జిణీ యాదగిరిరావు హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలంటే చివరి దశలో రివిజన్ ఎంతో కీలకమని వారు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు, సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# రిపబ్లిక్ డే సందర్భంగా టోర్నమెంట్ ఆటల పోటీలు


### హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి



**కూకట్‌పల్లి, జనవరి 22 (ప్రభాత సూర్య) :** రిపబ్లిక్ డే సందర్భంగా కూకట్?పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి తెలిపారు. కాలనీ వాసుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఐక్యత, స్నేహభావాలను బలోపేతం చేయడమే ఈ టోర్నమెంట్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్?లో భాగంగా బాడ్మింటన్, చెస్, క్యారమ్ వంటి ఇండోర్ గేమ్స్?తో పాటు మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విజేతలకు రిపబ్లిక్ డే రోజున బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. కాలనీ యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని, పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన యువ నాయకులు కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రోడ మేస్త్రి నగర్ డివిజన్ ల పరిధిలో ని శ్రీరామ్ నగర్ లోగల శివ మార్కండేయ స్వామి దేవాలయంలో ఆలయ ఛైర్మెన్ గుదే రాజశేఖర్ పద్మశాలి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మార్కండేయ జయంతోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర?స్ యువ నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కండేయుని కృపా కటాక్షాలతో డివిజన్ ప్రజలందరూ ప్రశాంత జీవనం గడపాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్వ శంకరయ్య, శ్రీరాములు,తెలంగాణ సాయి, అశోక్,బాలకృష్ణ,వెంకటేష్, పోలేపల్లి శేషారెడ్డి,రాయి విగ్నేష్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రయోగ సామాగ్రి సరఫరాకు
# సీల్డ్ టెండర్ల ఆహ్వానం
### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్. గోవిందరామ్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 22:** ఫిబ్రవరి రెండవ తేదీ నుండి జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల నిమిత్తం, సంగారెడ్డి జిల్లాలోని 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అవసరమైన ప్రయోగ సామాగ్రి సరఫరా చేయడానికి అర్హులైన ప్రయోగ సామాగ్రి పంపిణీదారుల నుండి సీల్డ్ టెండర్లు,సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్. గోవిందరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్, సీల్డ్ కొటేషన్ దరఖాస్తుల అమ్మకం తేదీ 23-01-2026 కాగా,సీల్డ్ కొటేషన్లు తెరిచే చివరి తేదీ 24-01-2026 అని ఆయన తెలిపారు. ల్యాబ్ మెటీరియల్ బిడ్డర్ల ఎంపిక 27-01-2026 న నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సంబంధిత పంపిణీదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు సంస్థ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్జీఎస్టీ పత్రాలు,ఆదాయం , వార్షిక టర్నోవర్‌కు సంబంధించిన ధృవీకరణ పత్రాలు ఇతర అవసరమైన ధృవపత్రాలుతప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు విధానం, నిబంధనలు ఇతర వివరాల కోసం జిల్లా కలెక్టరేట్ భవనంలోని మొదటి అంతస్తులో గల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంను నేరుగా గానీ లేదా సెల్ నెంబర్: 9440816027 ద్వారా గానీ సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ప్రేమ్ గౌడ్





**గండిపేట్, : సూర్యా ప్రతినిధి:** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా సత్వరమే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎన్ ధనంజయ, కళ్లెం లక్ష్మారెడ్డి. సనా ఉల్లా, బాస శ్రీను, కోటపవన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కమ్యూనిటీ హాల్ మహిళా బిల్డింగ్‌లోకి మార్చడం తగదు
### అభ్యంతరం వ్యక్తం చేసిన స్థానిక మహిళలు





**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** మహిళా గ్రూప్ బిల్డింగ్‌లోకి రాజేంద్రనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చే నిర్ణయం సరైంది కాదని మహిళా పొదుపు సంఘం సభ్యురాలు యాదమ్మ అన్నారు. ఈ మేరకు స్థానిక మహిళలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళల స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల కోసం కేటాయించిన భవనాన్ని ప్రభుత్వ కార్యాలయంగా మార్చడం అన్యాయమని వారు పేర్కొన్నారు. ఈ భవనంలో రోజువారీగా మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటైతే మహిళల భద్రతతో పాటు వారి కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుందన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను వెంటనే నిర్ణయం ఉపసంహరించుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తూ, సబ్ రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పరికరాలను బయటపడేసి ధర్నాకు దిగారు. అడ్డుకున్న మహిళల పై సబ్ రిజిస్టర్ రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాట్మెంట్ అయిన సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని అడ్డుకోవద్దని సముదాయించారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని మహిళలు హెచ్చరించారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### మాదక ద్రవ్యాల నిరోధానికి అన్నిశాఖల సమన్వయం అవసరం.. అడిషనల్ కలెక్టర్ పాండు, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 22:** యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి సంగారెడ్డి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లతో కలిసి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ ( ఎసిఓఆర్ డి) జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల రవాణా చేసినా, వినియోగించినా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కావొద్దని, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అర్బన్, రూరల్ అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, డ్రగ్స్ వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిరోధక కమిటీలు చురుకుగా పనిచేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు మాట్లాడుతూ ,ముఖ్యంగా విద్యాసంస్థల్లో సూక్ష్మ నిఘాతో పటిష్ట చర్యలు తీసుకుని విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలని తెలిపారు. గంజాయి సాగు చేస్తున్న వారిని గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డ్రగ్స్ నిరోధానికి వివిధ కళాశాలలు, వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, గీతం యూనివర్సిటీ, మహేశ్వర మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ విద్యాసంస్థలు, వోక్సిన్ యూనివర్సిటీ ప్రతినిధులు, డీడబ్ల్యువో, డీసీహెచ?స్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఆర్టీసీ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఆర్బిట్ మాల్ వద్ద స్పెషల్ డ్రైవ్‌లో పెండింగ్ చలాన్లపై కఠిన చర్యలు.....



**కొండాపూర్ ప్రభాత సూర్య :** స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గురువారం ఇన్‌ఆర్బిట్ మాల్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించగా శివ రామకృష్ణ అనే వ్యక్తి టీఎస్ 08 జీఎక్స్ 0750 కారులో రాగా వాహనాన్ని పరిశీలించగా 2025 సంవత్సరానికి సంబంధించి మూడు చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించబడింది. వాటిని వెంటనే క్లియర్ చేయాలని సూచించగా, అమౌంట్ లేదని, హైకోర్టు ఆర్డర్ ఉందని తెలిపాడు. సీపీ రమేష్ ఐపీఎస్, డీసీపీ సాయి మనోహర్ ఇచ్చిన ఆదేశాల మేరకు చట్టపరమైన కోర్టు ఫారమ్‌లు రాయడానికి సిద్ధమవుతుండగా, కోర్టుకు వెళ్లవద్దని అభ్యర్థించి తన మిత్రుడి సహాయంతో ఆన్‌లైన్ ద్వారా మొత్తం చెల్లించి చలాన్లు క్లియర్ చేసి కృతజ్ఞతలు తెలిపి వెళ్లిపోయాడు. పెండింగ్ చలాన్లు ఉన్నవారు క్లియర్ చేయని పక్షంలో వారి ఒరిజినల్ ఆర్‌సీ లేదా డీఎల్‌ను సీజ్ చేసి, కోర్టు రిఫరల్ ఫారమ్, పెండింగ్ చలాన్ జాబితా, సీజ్ రిపోర్ట్‌తో కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ వాహన తనిఖీలో ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్ , శ్రీకాంత్ ఆర్ఐ, రాఘవేందర్ ఆర్ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వల్పంగా దిగివచ్చిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,జనవరి:** బంగారం.. వెండి ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. గత కొద్దిరోజులగా ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. గోల్డ్, సిల్వర్ పోటాపోటీగా రాకెట్‌లా దూసుకుపోయాయి. సరికొత్త రికార్డులు సృష్టిస్తూ కొనుగోలుదారులను బెంబేలెత్తించాయి. అలాంటిది బుధవారం అగ్ర రాజ్యాధినేతల నుంచి వచ్చిన సానుకూల ప్రకటనలు పసిడి పరుగులకు బ్రేక్‌లు పడేలా చేశాయి. భారతదేశంతో వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకుంటున్నట్లు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా లేయెన్ ప్రకటించారు. అలాగే అతి త్వరలో భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం పూర్తవుతుందని ట్రంప్ ప్రకటించారు. ఈ ఇద్దరి నేతల ప్రకటనతో బంగారం, వెండి ధరలు దిగొచ్చినట్లుగా కనబడుతోంది. ఈరోజు తులం గోల్డ్‌పై రూ. 2,290 తగ్గగా.. కిలో వెండిపై రూ. 5,000 తగ్గింది. తులం గోల్డ్‌పై రూ. 2,290 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,54,310 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ. 2,100 తగ్గడంతో రూ. 1,41,450 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ. 1,720 తగ్గడంతో రూ. 1,15,730 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక సిల్వర్‌కు బ్రేకులు పడ్డాయి. ఈరోజు కిలో వెండిపై రూ. 5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ. 3,25, 000 దగ్గర అమ్ముడవుతోంది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ. 3,40,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో మాత్రం కిలో వెండి ధర రూ. 3,25, 000 దగ్గర అమ్ముడవుతోంది.



## నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా
### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్, సూర్య ప్రతినిధి:** నిరుపేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. హైదర్షాకోట్ డివిజన్ కు చెందిన సాయిరాం గౌడ్ గత సంవత్సరం చనిపోవడంతో అతని కుమార్తెలు వైష్ణవి, సుభాషినిల పై చదువుల కోసం హాస్టల్లో చేర్పించేందుకు సిఫారసులు లేఖలను అందజేశారన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఇద్దరు విద్యార్థినిలు కీసరలోని బాలికల ప్రభుత్వ హాస్టల్లో సీటు పొందడంతో తండ్రి లేని పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేసిన ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు విద్యార్థినిల తల్లి అపర్ణ, బంధువులు శ్రీనివాస్ గౌడ్, హరీష్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దుర్గం చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య...

**మాదాపూర్ ప్రభాత సూర్య:** దుర్గం చెరువులో వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన . ఈ సంఘటన గురువారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం... కొత్తపేట శంకరం పేటకు చెందిన నిమ్మల గారి నరేష్ (25) కెపిహెచ్ బి శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉంటు కిరాణా షాప్ వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ నెల 22వ తేదీన మద్యాహ్నం 2:30 గంటల సమయంలో మాదాపూర్ లోని దుర్గం చెరువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. నీటిలో నుండి అతని శవం పైకి తేలుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించగా హుటీహుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు లేక్ పోలీసుల సహాయంతో శవాన్ని బయటకు తీశారు. అనంతరం శవ పరీక్ష నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆత్మహత్యకు గల కారణాలను గురించి ఆరా తీస్తున్నారు.





# ప్రజల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

### బీఆర్ఎస్ నాయకులు

**గండిపేట్, సూర్యా ప్రతినిధి:** ప్రజల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పాలకులు వైఫల్యం చెందుతున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన మీ సమస్య – మా బాధ్యత, ప్రజలతో – ప్రజలకోసం కార్యక్రమంలో భాగంగా నార్సింగి రోడ్డు వినాయక నగర్, కులీ కుతుబ్ షాయి కాలనీ ప్రాంతాలు పర్యటించారు. కిరాణా షాపులో పనిచేస్తున్న 70 ఏళ్ల వృద్ధురాలికి కనీసం వైద్యం సరిగా అందించలేకపోతున్నారన్నారు. అనారోగ్య రీత్యా తమ కుటుంబ సభ్యుడు ఆసుపత్రికి వెళ్తే రూ.4 లక్షలు ఖర్చయి ప్రభుత్వాలు చెప్పే ఆరోగ్యశ్రీ లేదా ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలు అందక ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేవలం రూ.45 వేలు మాత్రమే రావడంతో మిగిలిన అప్పు తీర్చడానికి పని చేసుకుంటున్నానని చెప్పడం తీవ్ర బాధను కలిగించిందన్నారు. ప్రజాపాలన అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం వికసిత్ భారత్ అని చెప్పే కేంద్ర ప్రభుత్వం స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ సామాన్యులకు సరైన వైద్య సదుపాయాలు అందజేయ లేని పరిస్థితి నెలకొందని వివరించారు. నార్సింగి రోడ్డు ఇరుకుగా ఉండి వాహనాల రాకపోకలతో, దుమ్ము ధూళితో ప్రజల సతమతమౌతున్నారని, అందుకు తోడుగా కొన్ని చోట్ల వీధి దీపాలు వెలిగని కారణంగా మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జై రామ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, హుసన్, బాలకృష్ణ, రేఖ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం



(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,సూర్యా ప్రతినిధి:** తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.





# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో ప్రవేశాలకు అవగాహన సదస్సు : పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 22:** మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలు, సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రవేశాల అవగాహన కార్యక్రమానికి నాంది పలుకుతూ, అడ్మిషన్స్ బ్యానర్ మరియు పాంప్లెట్లను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి (ఐవీజో) విశాలాక్షి , ూజ డి. బహుమతి , విజిలెన్స్ అధికారులు గౌస్ పాషా , శ్రీ జగదీశ్వర్ , అకడమిక్ కోఆర్డినేటర్ వసీముద్దీన్ , అలాగే జిల్లా పరిధిలోని వివిధ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధికారులు, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలపై విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మైనారిటీ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు అందించాలనే ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా ప్రతిబింబించిందని, జిల్లా యంత్రాంగం, విద్యా సంస్థల సిబ్బంది సమిష్టి కృషితో ప్రవేశాల ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లనున్నామని అధికారులు వెల్లడించారు.






# శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతరను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 22 :** మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 12 నుంచి 20 వరకు జరగనున్న ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతరను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు. శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర నిర్వహణ ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావుతో కలిసి ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపట్టనున్న ఏర్పాట్లను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళా భక్తులకు ప్రత్యేకంగా అధిక సంఖ్యలో టాయిలెట్లు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, స్నానాలకు అవసరమైనన్ని షవర్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దేవస్థానం వరకు వెళ్లే కనెక్టివ్ రోడ్లను మరమ్మతులు చేయించి గుంతలు పూడ్చాలని, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జాతర ఆవరణతో పాటు దేవస్థానం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం సక్రమంగా జరిగేలా చూడాలని, ఎక్కువ మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించు కోవాలని, బ్లీచింగ్, క్లోరినేషన్, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులనుఆదేశించారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతర ప్రాంతంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, 108 అంబులెన్స్ వాహనాన్నిఅందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు దేవస్థానం పరిసరాల్లో అగ్నిమాపక పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకుసూచించారు. భద్రతా పరంగా గుడి లోపల, బయట, గుడి ఆవరణలో, పార్కింగ్ ప్రాంతాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మహిళల స్నాన ప్రాంతాల్లో మహిళా పోలీస్ సిబ్బందిని నియమించాలని పోలీస్ శాఖ అధికారులకు తెలిపారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. భక్తుల ఆహ్లాదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు దివ్యాంగ భక్తుల కోసం వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు. దేవస్థానం వద్ద మరో సారి ఆయా అధికారులు అందరితో మీటింగ్ ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, షిఫ్ట్ వారీగా అధికారుల వివరాలు పొందుపరచాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే ఆర్డీవో లేదా తన దృష్టికి తీసుకురావాలని దేవస్థానం ఈవోకు సూచించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు మాట్లాడుతూ, ప్రతి శాఖ అధికారి తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, రోజువారీ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా జరిగేలా చూడాలని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ఫిబ్రవరి 14 నుంచి భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళల స్నాన ప్రాంతాల్లో మహిళా పోలీసులను నియమించి, కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మరియు డిపిఓ జానకి రెడ్డి, జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి దేవుజా, ఆయా శాఖల అధికారులు, ఝరాసంగం తహసిల్దార్, దేవస్థానం ఈవో శివ రుద్రప్ప, చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, గ్రామ సర్పంచ్ వినోద, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

దర్శించుకునేందుకు వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 4వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కులమతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తూ.. సమ్మక్క–సారక్కల త్యాగాలను, గిరిజన సంస్కృతిని సజీవంగా నిలబెడుతోంది. కాకతీయుల కాలం నుంచి ఇప్పటి వరకు మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క–సారలమ్మ వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రెండేళ్లకోసారి నిర్వహించే జాతర వేడుకలు మాఘశుద్ధ పౌర్ణమికి ముందు నాలుగురోజులపాటు సమ్మక్క–సారలమ్మ జాతరను భక్తులు కోలాహలంగా జరుపుకుంటారు. పేరుకే గిరిజన జాతర అయినప్పటికీ అన్నివర్గాలకు చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలకు పూజలు చేస్తారు. ఈనెల 28నుంచి సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా తల్లులను దర్శించి మొక్కులు చెల్లించడానికి భక్తజనం సిద్ధమవుతున్నారు. వనదేవతలకు బెల్లం కొనుగోలు చేసి భక్తులు పంచిపెడుతున్నారు. దీంతో బెల్లందుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కెట్లో 10కిలోల బెల్లంముద్దలు రూ.50 కిలో అయితే రూ.55వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. దీంతో బెల్లం అమ్మకాలకు గిరాకీ పెరిగింది. దీనిని బంగారంగా భావించి అమ్మవార్లకు సమర్పిస్తారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

### పట్టుబడ్డ 270మందికి జైలు శిక్ష

హైదరాబాద్,జనవరి 22: 2026 న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవర్‌లో పట్టుబడిన వారిలో 270 మందికి జైలు శిక్ష విధించారు. 2025 డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వందలాది మంది పట్టుబడ్డారు. ఈ కేసుల్లో విచారణ చేపట్టిన నగరంలోని పలు న్యాయస్థానాలు మొత్తం 270 మందికి జైలు శిక్ష విధిస్తూ తీర్పులు వెలువరించాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను వారి కార్యాలయాలు, కళాశాలలకు పంపిస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

**తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు ఇప్పుడు రాష్ట్ర పారిశ్రామిక ప్రతిష్టను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వేదిక 2026 దావోస్ సదస్సు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో, మద్యం తయారీ పరిశ్రమల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశాయి.**

## మద్యం డబ్బులు చెల్లించండి

# డిస్టలరీస్ వార్నింగ్



తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు ఇప్పుడు రాష్ట్ర పారిశ్రామిక ప్రతిష్టను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వేదిక 2026 దావోస్ సదస్సు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో, మద్యం తయారీ పరిశ్రమల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశాయి. సుమారు రూ. 3,900 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించకపోతే, రాష్ట్రానికి వచ్చే కొత్త పెట్టుబడులు ఆగిపోవడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న ఇన్వెస్టర్ల నమ్మకం కూడా సన్నగిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి.(బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా , కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజెస్ కంపెనీస్) సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశాయి. తెలంగాణ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ తమకు రూ. 3,900 కోట్లు చెల్లించాల్సి ఉందని, అందులో రూ. 900 కోట్లు ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించాయి. డియాజియో, పెర్నోడ్ రికార్డ్, యునైటెడ్ బ్రూవరీస్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ బకాయిల అంశంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు."రాష్ట్ర ఖజానాకు మద్యం రంగం భారీగా ఆదాయాన్ని సమకూరుస్తుంది. ఒప్పందం ప్రకారం 45 రోజుల్లో చెల్లింపులు చేయాల్సి ఉండగా, నెలల తరబడి జాప్యం చేయడం వల్ల సరఫరా గొలుసు దెబ్బతింటుంది. ఇది ఉద్యోగాలపై కూడా ప్రభావం చూపుతుంది" అని ఈ మూడు సంఘాలు పేర్కొన్నాయి.తెలంగాణలో పారిశ్రామిక పెట్టుబడులు గత ఏడాదితో పోలిస్తే సగానికి పైగా పడిపోయాయి. 2023-24లో రూ. 28,100 కోట్లుగా ఉన్న పెట్టుబడులు, 2024-25 నాటికి రూ. 13,730 కోట్లకు పడిపోవడం గమనార్హం. బకాయిల చెల్లింపులో జాప్యం కూడా ఇందుకు ఒక కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు, తెలంగాణ ఎక్సైజ్ ఆదాయం గత పదేళ్లలో నాలుగు రెట్లు పెరిగింది. 2013-14లో రూ. 9,000 కోట్లుగా ఉన్న ఆదాయం, 2023-24 నాటికి రూ. 38,000 కోట్లకు చేరుకుంది. కేవలం అక్టోబర్ 2025లోనే లైసెన్స్ ఫీజుల ద్వారా ప్రభుత్వం రూ. 3,000 కోట్లు వసూలు చేసింది. ఇంత భారీ ఆదాయం వస్తున్నా, సరఫరాదారులకు బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని కంపెనీలు ప్రశ్నిస్తున్నాయి."ముఖ్యమంత్రిని 2024 జూలైలో కలిసినప్పుడు మూడు నెలల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ 2025 జనవరి నాటికి మళ్లీ చెల్లింపులు ఆగిపోయాయి. ఇది చాలా క్లిష్టమైన పరిస్థితి" అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక మద్యం కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో బీర్ మార్కెట్‌లో 70 శాతం వాటా కలిగిన యునైటెడ్ బ్రూవరీస్ ఇప్పటికే కు సరఫరా నిలిపివేసింది. పెరిగిన ముడిసరుకు ఖర్చులకు అనుగుణంగా ధరలు సవరించకపోవడం, పాత బకాయిలు పేరుకుపోవడంతో కార్యకలాపాలు నిర్వహించడం భారంగా మారిందని సంస్థ తెలిపింది. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో పన్నుల పెంపు వల్ల సేల్స్ తగ్గిన నేపథ్యంలో, మద్యం కంపెనీలకు తెలంగాణ కీలక మార్కెట్. కానీ ఇక్కడి చెల్లింపుల జాప్యం వారిని అయోమయంలో పడేస్తోంది.వెంటనే లైసెన్స్ వేలం ద్వారా వచ్చిన నిధులతో బకాయిలు చెల్లించి, ఇన్వెస్టర్లలో భరోసా నింపాలని పరిశ్రమ వర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

# ప్రారంభమైన పులుల లెక్కలు...

పులుల లెక్క, మొత్తం అటవీ జీవవైవిధ్యాన్ని అంచనా వేయడానికి అటవీ శాఖ సిద్ధమైంది. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026ను నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేసింది. రాష్ట్రంలో పులులు, వాటి ఆహారమైన శాఖాహార జంతువులను కూడా లెక్కిస్తారు.ఈ కార్యక్రమంలో భాగంగా 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న 3,053 అటవీ ప్రాంతాలలో క్షేత్రస్థాయి డేటా సేకరణ జరుగుతుంది. ఈ సర్వేలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్, వన్యప్రాణుల అభయారణ్యాలు, అభయారణ్యాలు, ఇతర అటవీ ప్రాంతాలు ఉంటాయి. తెలిసిన పులుల కదలిక జోన్‌లపై మాత్రమే కాకుండా.. వాటి ఆవాసాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ లెక్కింపు జరుగుతుంది.శిక్షణ పొందిన అటవీ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు ట్రాన్సెక్ట్ లైన్లు వేయడం ద్వారా, టైగర్ పగ్‌మార్క్‌లు, స్కాట్ నమూనాలు, స్క్రాచ్ మార్క్‌లు వంటి సంకేతాలను నమోదు చేయడం ద్వారా క్షేత్రస్థాయి సర్వేలను నిర్వహిస్తారు. అటవీ నివాస పరిస్థితులు, మానవ కార్యకలాపాల ప్రభావంపై డేటాను కూడా మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగించి సేకరిస్తారు.ఈ కార్యక్రమంలో 1,129 మంది వాలంటీర్లు నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు. జెజెఖీ, ఎ౦×జూూ, యానిమల్ వారియర్స్, డెక్కన్ బర్డర్స్, ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ వంటి ప్రభుత్వేతర సంస్థలు దాదాపు 430 మంది శిక్షణ పొందిన సభ్యులతో ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నాయి. అటవీ విభాగాల అవసరాల ఆధారంగా జిల్లా వారీగా వాలంటీర్లను నియమించారు. శాఖాపరమైన పర్యవేక్షణలో డేటా సేకరణలో సహాయం చేస్తారు. సేకరించిన డేటాను కెమెరా ట్రాపింగ్, శాస్త్రీయ విశ్లేషణతో కూడిన తదుపరి దశలలో పులుల సంఖ్య, ఇతర వన్యప్రాణుల స్థితిని సమగ్రంగా అంచనా వేయడానికి ఉపయోగిస్తారు.పులి అడుగులు, చెట్లకు గోకే గుర్తులు, మలం ఆధారంగా వాటి ఆచూకీ తెలుసుకుంటారు. ఇందుకోసం టెక్నాలజీని వాడుతారు. ఇప్పటిదాకా పులుల సంఖ్యపై కచ్చితమైన సమాచారం లేదు. దీంతో వాటి సంరక్షణ చర్యలు ఇబ్బందులు అయ్యేవి. తాజాగా పులుల గణనతో ఆ సమస్య తీరనుంది. రాబందును పట్టించిన జీపీఎస్‌మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం బహిరన్ దిబ్బ గ్రామ శివారులో ఒక రాబందు కనిపించింది. నిజానికి రాబందులు కనిపించడం అరుదు కదా. దీంతో గ్రామస్థుల్లో భయం మెదలైంది. ఆకాశం నుంచి అకస్మాత్తుగా వచ్చిన ఈ పక్షిని చూసిన జనాలు ఆలోచనల్లో పడ్డారు. ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఇక ఆ పక్షి కాళ్లకు స్టిక్కర్లు, నంబర్లు, చిన్న పరికరాలు ఉండటంతో



ఆశ్చర్యంగా చూశారు.అయితే కొందరు యువకులు పరికరాలను చూసి ఏదైనా గూఢచారి పక్షి కావొచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు. మరికొందరైతే గ్రామానికి ఏదైనా కీడు జరుగుతుందని కూడా మాట్లాడుకున్నారు. ఈ రాబందుకు సంబంధించిన విషయం సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ విషయం అటవీ శాఖ అధికారులకు కూడా తెలిసింది. దీంతో వారు రంగంలోకి దిగారు. దీనిపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ క్లారిటీ ఇచ్చారు. దేశంలో అంతరించిపోతున్న రాబందుల జాతిని కాపాడేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంరక్షణ ప్రాజెక్టును అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే.. రాబందుల కదలికలు, నివాస ప్రాంతాలు, ఆహార లభ్యత లాంటి అంశాలను అధ్యయనం చేసేందుకు వాటి కాళ్లకు జీపీఎస్ ట్రాకర్లు, గుర్తింపు ట్యాగులు అమర్చుతున్నారన్నారు. ఈ రాబందులు దేశవ్యాప్తంగా ఎక్కడ తిరిగినా.. వాటి లొకేషన్‌ను వైల్డ్ లైఫ్ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు.ఈ టెక్నాలజీ ద్వారా రాబందుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారం సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. రాబందుల రక్షణ అందరి బాధ్యత అని చెప్పారు. ఈ పక్షులకు హాని కలిగించినా.., పట్టుకునేందుకు ప్రయత్నించినా.. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థులు ఎలాంటి భయం లేకుండా రాబందును పట్టించుకోకుండా వెళ్లాలని చెప్పారు.

# ట్రాఫిక్ చక్ర బంధనం నుంచి బయటకు ఎలా...



తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సైబర్ నేరాలను, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుతం, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టారు. ఆ దిశగా యువ ఐపిఎస్ అధికారులకు ఆ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు కొత్తగా రూపుదిద్దుకుంటున్న 'ఫ్యూచర్ సిటీ' పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ బదిలీల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.జిల్లాల్లో అదనపు ఎస్పీలుగా సమర్థవంతంగా పనిచేస్తున్న యువ అధికారులను ఎంపిక చేసి, వారికి నగరంలో ట్రాఫిక్ డిసిపిలుగా పోస్టింగులు ఇచ్చారు. ఈ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా ఉన్న అవినాష్ కుమార్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి-1 (ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు) గానూ, ఉట్నూరు అదనపు ఎస్పీగా ఉన్న కాజల్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి-2 (గోల్కొండ, జూబ్లీహిల్స్ జోన్లు) గానూ నియమించారు. అదేవిధంగా జగిత్యాల అదనపు ఎస్పీ ఎస్. శేషాద్రిని రెడ్డిని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి-2 (కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు) బాధ్యతల్లోకి తీసుకురాగా, భువనగిరి అదనపు ఎస్పీ కనకాల రాహుల్ రెడ్డికి మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ డిసిపి-1 బాధ్యతలు అప్పగించారు.ములుగు జిల్లా ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న శివం ఉపాధ్యాయను ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ ట్రాఫిక్ డిసిపిగా నియమించడం విశేషం. రైల్వేస్ డిఐజి హోదాలో ఉన్న జి. చందనా దీప్తిని ఫ్యూచర్ సిటీ అడ్మిన్ మరియు ట్రాఫిక్ అదనపు సీపీగా నియమించగా, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న బికె రాహుల్ హెగ్డేను అదే కమిషనరేట్ లో ట్రాఫిక్ డిసిపి-3 (చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లు) గాను, సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న జి. రంజన్ రతన్ కుమార్ ను అక్కడే ట్రాఫిక్ డిసిపి-1 (శేర్లింగంపల్లి జోన్) గాను ప్రభుత్వం బదిలీ చేసింది.అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమాలను అడ్డుకునేందుకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌లో డిఐజి గా అభిషేక్ మహంతిని నియమించారు. తద్వారా సహజ వనరుల లూటీని అరికట్టడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా కఠిన చర్యలు చేపట్టనున్నారు. మొత్తంగా చూస్తే, తాజా ఐపిఎస్ అధికారుల బదిలీల్లో అటు అనుభవానికి, ఇటు యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో కొత్త రూల్

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 10 అంతస్తులు దాటి నిర్మించే భవనాలకు టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేసింది. చెరువులు, నదుల పరిరక్షణకు భూసేకరణను వేగవంతం చేసేందుకు ఆకర్షణీయమైన టీడీఆర్ ప్యాకేజీని ప్రకటించింది. హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేసేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని చెరువులు, నదుల పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం భూసేకరణను వేగవంతం చేసేందుకు 'టీడీఆర్' నిబంధనలను సవరిస్తూ పురపాలక శాఖ జీవో నం.16ను విడుదల చేసింది. ఈ కొత్త ఉత్తర్వులు ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించిన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 300 డివిజన్లకు వర్తిస్తాయి.కొత్త నిబంధనల ప్రకారం.. నగరంలో 10 అంతస్తులు దాటి నిర్మించే ప్రతి భవనానికి టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేశారు. 11వ అంతస్తు నుంచి పై అంతస్తుల వరకు మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో 10 శాతానికి సమానమైన టీడీఆర్ సర్టిఫికెట్లను బిల్డర్లు సమర్పించాల్సి ఉంటుంది. దీనివల్ల మార్కెట్?లో నిల్వ ఉన్న టీడీఆర్ బాండ్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతుంది. ఒకవేళ బిల్డర్లు తమ భూమిని ప్రభుత్వానికి ఉచితంగా అప్పగిస్తే.. వారికి సెట్‌బ్యాక్, భవన ఎత్తు నిబంధనలలో ప్రత్యేక సడలింపులు కూడా కల్పిస్తారు.చెరువులు, నదుల సమీపంలోని పట్టా భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీని ప్రకటించింది.

# భూభారతిలోనూ...అవే లోపాలు

ప్రభుత్వ పతనానికి ఒక ప్రధాన కారణమైన ధరణి పోర్టల్?లోని లోపాలను సరిదిద్ది, పారదర్శకమైన భూ రికార్డుల నిర్వహణ కోసం ప్రస్తుత ప్రభుత్వం భూభారతి ని ఎంతో ఆర్భాటంగా తీసుకువచ్చింది. అయితే, ఆచరణలో ఈ కొత్త వ్యవస్థ కూడా పాత రోగాలనే ప్రదర్శిస్తుండటం ఇప్పుడు రైతాంగాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల జనగామ, యాదాద్రి జిల్లాల్లో వెలుగుచూసిన చలాన్ల కుంభకోణం ఈ వ్యవస్థలోని సాంకేతిక లొసుగులను బట్టబయలు చేసింది. పేరు మార్చారు కానీ, అక్రమార్కులు చొరబడే మార్గాలను మాత్రం మూసివేయలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి.భూభారతి వెబ్?సైట్?లో ఎడిట్ ఆప్షన్లను వాడుకుని నిందితులు ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల గండి కొడుతున్నారు. కేవలం సాఫ్ట్?వేర్ కోడింగ్?లో ఉన్న లోపాల వల్ల అక్రమార్కులు చలాన్ల విలువను మార్చి, ప్రభుత్వానికి తక్కువ డబ్బు చెల్లిస్తూ రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్?గా తీసుకుని వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సింది పోయి, సమస్య బయటపడినప్పుడు మాత్రమే స్పందిస్తూ అండర్ ప్లే చేస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. లోపాలను ఆదిలోనే గుర్తించి అరికట్టడంలో ఐటీ విభాగం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. భూముల మార్పిడి, వారసత్వ సంక్రమణ, పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పుల సవరణ వంటి అంశాల్లో భూభారతి ఇంకా వేగం పుంజుకోలేదు. స్లాట్ బుకింగ్ దొరకకపోవడం, డాక్యుమెంట్లు అప్?లోడ్ కాకపోవడం వంటి సాంకేతిక సమస్యలతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ధరణిలో ఉన్న సమస్యలే ఇక్కడా కొనసాగుతున్నాయి, మాకు ఒరిగిందేమిటి అని రైతులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడం వల్ల మధ్యవర్తులు మళ్లీ రంగప్రవేశం చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నారు.గత ఎన్నికల్లో ధరణిపై ఉన్న ప్రజా వ్యతిరేకతను బీఆరఎవతీచస్ ప్రభుత్వం తక్కువ అంచనా వేసి భారీ మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు అదే బాటలో భూభారతి వల్ల వచ్చే ఫిర్యాదులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భూమి అనేది సగటు మనిషికి అత్యంత సెంటిమెంట్ , ఆర్థిక మూలాధారం. అక్కడ చిన్న తప్పు జరిగినా అది పాలనపై తీవ్ర వ్యతిరేకతకు దారి తీస్తుంది. భూభారతి పట్ల పెరుగుతున్న అసంతృప్తిని ప్రభుత్వం సకాలంలో గుర్తించకపోతే, అది రాబోయే ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వానికి చేదు అనుభవాలను మిగిల్చే అవకాశం ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.